# వేగుచుక్క

VC NEWS

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 10 ఫిబ్రవరి 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 172

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## రేవంత్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం




## మున్సిపల్ ఎన్నికల వేళ

రెండ్రోజులు పాటు మద్యం దుకాణాలు బంద్




## 11న మున్సిపల్ పరిధిలో సెలవు

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం

12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి

రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం

మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో

తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి

ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి

**దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు


మిగతా 2లో




## రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు

**మున్సిపల్ ఎన్నికల తరవాత పన్నుపోటు**


2లో


**సిఎం రేవంత్‌పై ఎంపి డికె అరుణ ఆరోపణలు**

మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు.

## బిఆర్ఎస్ ప్రచారంతో కార్యకర్తల్లో జోష్



**రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే పాలన చేతకాక... హామీలను అటకెక్కించారు హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటాం భూపాలపల్లి ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్ ”**

**ఓటుకు నోటు సాక్ష్యాలు దగ్ధం**

**ఫోరెన్సిక్ అగ్నిప్రమాదం ఓ కుట్ర**

**ప్రచారంలో సిఎం రేవంత్‌పై కెటిఆర్ ఆరోపణలు**

జయశంకర్ భూపాలపల్లి,: నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదం లో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ.4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదని ÷ర్ అయ్యారు. జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త, దివంగత రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు


- మిగతా 2వ పేజీలో


## పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా మద్దతు మాకే

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధీమా




## ఓటు కోసం నేతల పాట్లు

ఎక్కడెక్కడో ఉన్న వారి కోసం ఆరా

వచ్చేవారికి ఆఫర్లతో రప్పించే యత్నం

ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. 13 ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఆయా మున్సిపాలిటీల పరిధిలోని మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.




## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

116 మున్సిపాలిటీలు ,7 మున్సిపల్ కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం

11న పోలింగ్‌కు ఎన్నికలసంఘం సర్వం ఏర్పాట్లు



వేగుచుక్క

# స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు సాధించాలి




అమరావతి: ప్రభుత్వ పథకాలను అట్టడుగు వర్గాలకు కూడా చేరవేయాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలో మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా పాల్గొన్నారు. జీఎస్‌డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం సమీక్షించారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా సాంకేతికతతో పాటు అవేర్, డేటా లీక్, పాలనలో ఏఐ టూల్స్ వినియోగం, కేంద్ర ప్రాయోజిత పథకాల యాక్షన్ ప్లాన్, యువతకు నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం అమలుపై చర్చించారు. విశాఖలో గూగుల్ తో పాటు ఇతర సంస్థలు కూడా డేటా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాయి.. మొత్తం 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లు రాబోతున్నాయి.. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా తయారీకి కూడా కార్యాచరణ మొదలైందిఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వివిధ

అంశాలపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ల సదస్సులు నిర్వహించేవారు కాదు.. ఇప్పుడు మూడునెలల కోసారి నిర్వహిస్తున్నాం. ప్రతినెలా రెండుసార్లు మంత్రివర్గ భేటీ జరుగుతోంది. నెలవారీగా అధికారులు సమీక్ష చేసుకోవాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇన్‌ఛార్జ్ మంత్రులు సమర్థంగా పనిచేయాలి. ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు వెళ్తోంది. అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్‌కు శంకుస్థాపన చేశాం. రెండేళ్లలో ఇక్కడి నుంచి క్వాంటం కంప్యూటర్లు తయారవుతాయి. మనమే ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లు అందిస్తాం. ఏఐ, క్వాంటం కంప్యూటర్లు, డేటా సెంటర్లతో పెనుమార్పులు వస్తాయని సీఎం అన్నారు. వివిధ శాఖల వారీగా పురోగతిని అధికారులు సీఎంకు వివరించారు. సమావేశంలో స్త్రీ శక్తి పథకం విజయవంతమైన అమలుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఏపీఎస్‌ఆర్టీసీ పనితీరుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ఈ ప్రశంసలపై సంతోషం వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి.. తమకు బాధ్యత మరింత పెరిగిందన్నారు.స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు ప్రయాణ సేవలను ఏపీఎస్‌ఆర్టీసీ విజయవంతంగా అందించిందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకాన్ని కేవలం బరువుగా కాకుండా బాధ్యతగా స్వీకరించి సేవలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలను మహిళలకు అందిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ ఇంటి దగ్గర ఉన్న హెలిప్యాడ్ భూమిపై ఆరా తీశారు. జగన్ ఇంటి పక్కన ఉన్న హెలిప్యాడ్ కోసం భూమిని బలవంతంగా లాక్కున్నారు.. ప్రైవేట్ వ్యక్తికి దగ్గర కొనుక్కున్న భూమిని హెలిప్యాడ్ కోసం ఇవ్వనంటే.. బెదిరించారు.. అయినా ఇవ్వకపోతే.. 22-ఎలో పెట్టారు.. ప్రైవేట్ ల్యాండ్ ను దుర్మార్గంగా లాక్కున్నారు..

చట్టాలు చేయాల్సిన ముఖ్యమంత్రి, చట్టాలను అమలు చేయాల్సిన వ్యక్తి ప్రైవేట్ వ్యక్తి భూమిని ఇల్లీగల్ గా 22-ఎలో పెట్టాడు.. ఇది పరాకాష్ట కాదా? అని ప్రశ్నించారు. ఐదేళ్లు అవుతున్న అతనికి విముక్తి కలగలేదని తెలిపారు. మొన్న కలిసి అన్ని వివరాలు ఇచ్చారు.. భూములపై అప్పటి పాలకులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారు అనే దానిపై అందరూ ఆలోచించాలని చంద్రబాబు పేర్కొన్నారు.ఇక, రెవెన్యూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా ఇస్తున్నాం.. భూ వివాదాలు లేకుండా.. పకడ్బందీగా సర్వే ప్రక్రియ చేపడుతున్నాం.. క్యూఆర్ కోడ్ సహా ఇతర భద్రతా ఫీచర్లతో పాస్ పుస్తకాలను అందజేస్తున్నాం.. సాగునీటి కోసం ఇప్పటి వరకూ రూ. 24 వేల కోట్లు ఖర్చు చేశాం.. అని చంద్రబాబు వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో కీలక సమీక్షా సమావేశం సోమవారం ప్రారంభమైంది. సీఎస్ కె.విజయానంద్ స్వాగతోపన్యాసం చేశారు.

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి



అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళు తున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు.పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షాణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి

ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇకపోతే తెలంగాణ కోరిన మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ

వంటి పథకాలపై ఎలాంటి కదలిక లేదన్నారు. అయితే తెలంగాణ అభివృద్ధికి తాము రెండేళ్లలో అనేక పనులు చేపట్టామని అన్నారు.

## మొదటి పేజి తరువాయి

### క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు

అమరావతి: క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని చెప్పారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన వివిధ శాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పవన్ పాల్గొని మాట్లాడారు. తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని పవన్ అన్నారు. అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని తేల్చిచెప్పారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నా మన్నారు. పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ.11,328 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ.25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10వేల కోట్ల పనులు ప్రారంభ మయ్యాయని పవన్ తెలిపారు. ఉన్న తక్కువ వనరులను ఉపయోగించుకొని ఎక్కవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాని సహాయ సహకారాలు, ముఖ్యమంత్రి అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందని వెల్లడించారు. ప్రతి రూపాయి క్షేత్రస్థాయిలో కనిపించాలని... ప్రాజెక్టులు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఉదాసీనత ఉంటుందన్నారు డిప్యూటీ సీఎం. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్‌లు రీచ్ కావలంటే చాలా వరకూ ఎక్స్యూజెస్ కనిపిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి, తాను అకౌంటబిలిటీ ఫిక్స్ చేసుకుంటున్నామని.. అందుకే క్షేత్ర స్థాయిలో ఫలితాలు రావాలని కోరుతున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధన కోసం పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖల పురోగతిపై సమీక్షించారు. 2026-27లో కేంద్ర ప్రాయోజిత పథకాల కార్యాచరణపై దిశానిర్దేశర చేసారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార , ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా

ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది.

# మున్సిపల్ ఎన్నికల వేళ

హైదరాబాద్: మద్యం ప్రియులకు మున్సిపల్ ఎన్నికలు షాక్ ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ కీలక ప్రకటన చేసింది. రెండు రోజుల వైన్స్ బంద్ కానున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం ఆసన్నమవుతోంది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. 13 ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఆయా మున్సిపాలిటీల పరిధిలోని మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 9వ తేదీ నుంచి సాయంత్రం 5 గంటల నుంచి 11 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలను మూసివేయాలని ఎన్నికల, ఆబ్కారీ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా 13వ తేదీ వరకు ఫలితాల నేపథ్యంలో వైన్స్, బార్లు మూసివేయనున్నారు. మరోవైపు.. సోమవారంతో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. సాయంత్రానికి మైకులు మూగబోయాయి. గతానికి భిన్నంగా ఈసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు అధికార, ప్రతిపక్షాల మధ్య యుద్ధ వాతావరణాన్ని తలపించాయి. వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో రంగంలోకి దిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఒకరిపై మరొకరు పై చేయి సాధించాలన్న పట్టులతో ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాయి.

### పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

ఖమ్మం:రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేనోళ్లు.. ఇప్పుడెట్ల అభివృద్ధి చేస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, అధికారంలో ఉన్నప్పుడు దొర పోకడ తప్ప పేదోల కష్టాలు తెలుసుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. పంచాయితీల్లో మద్దుత తెలిపనట్లే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రాజమద్దతు తమకు ఉందన్నారు. చివరి రోజు ఆయన సుగిగాలి పర్యటనలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరేనని చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్నబియ్యం పండించే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు కూడా చెల్లిస్తున్నామన్నారు. 'ప్రస్తుతం ఉన్నది దొరల పాలన కాదు.. బడుగు,

# బిఆర్ఎస్ ప్రచారంతో కార్యకర్తల్లో జోష్



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ కూడా ప్రచారంలో దూసుకుపోయింది. చివరి రోజు కెటిఆర్, హరీష్ రావులు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు సంధించారు. ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. ఇప్పటికే వార్డులు, డివిజన్ల అభ్యర్థులు సహా బీఆర్ఎస్ ముఖ్య నేతల నుంచి గల్లీ నాయకుల వరకు ప్రచార క్యాంపెయిన్‌లో మునిగిపోయారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో సుడిగాలి పర్యటనలు చేపట్టారు. నిత్యం ఐదు లేదా ఆరు మున్సిపాలిటీలను చుట్టేసారు. ఓటర్లతో మమేకమై గులాబీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేటీఆర్ ఇప్పటికే రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో పర్యటించారు. ఆదివారం తాండూరు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాల పరిధిలోని కాంగ్రెస్ చేసిన మోసాలను బహిరంగసభా వేదికలపై ఎండగట్టారు. ఆరు గ్యారెంటీల పేరిట వంచించిన తీరును వివరిస్తూ ముందుకెళు తున్నారు. కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందాలను ఎండగడుతున్నారు. మరోవైపు హరీశ్‌రావు వారం రోజులుగా అలుపెరగకుండా ప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ పరిధిలోని సిద్దిపేట, గజ్వేల్, మెదక్, ఉమ్మడి రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లోని మున్సిపాలిటీల్లో పర్యటించారు. కాంగ్రెస్ రెండేండ్ల పాలన కుంభకోణాలకు నిలయంగా మారిందని ఆరోపణాస్త్రాలు సంధించారు. బీజేపీ తెలంగాణకు చేస్తున్న ద్రోహాన్ని ప్రజలకు విడమరిచి చెప్పారు. ఆదివారం పటాన్‌చెరువు, సదాశివపేట, జహీరాబాద్, సంగారెడ్డి, ఇంద్రేశం మున్సిపాలిటీల్లో ప్రచారం సాగించారు. ప్రచారంలో భాగంగా హరీశ్‌రావు సం గారెడ్డి జిల్లాలో ఆదివారం ఒకేరోజూ 15 కార్న ర్ మీటింగ్‌లో పాల్గొని రికార్డు సృష్టించారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ప్రచారానికి విశేష స్పందన లభిస్తున్నది. కేటీఆర్, హరీశ్‌రావు నిర్వహించిన సభలు, సమావేశాలకు పెద్దసంఖ్యలో జనం కదిలివచ్చారు. వారి ప్రసంగాలను ఆసక్తిగా వినడం కనిపించింది. కాంగ్రెస్, బీజేపీ నేతలపై విసిరిన పంచ్‌లకు ఈలలు, చప్పట్లతో ప్రతిస్పందనలు మార్మోగాయి. కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి దుర్భాషలాడుడిన తీరుపై ప్రజలు పిడికి÷-లలెత్తి ఆగ్రహాన్ని ప్రదర్శించారు. కాంగ్రెస్‌కు ఓటుతోనే బుద్ధిచెప్తామని హెచ్చరించారు. కేటీఆర్, హరీశ్‌రావు, మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మున్సిపల్ పార్టీ ఇన్‌చార్జిల ప్రచారజోరుతో అభ్యర్థులు సంతోషంగా ఉన్నారు. విజయం సాధిస్తామని ధీమా కనబరుస్తున్నారు. క్యాడర్‌లో సైతం ఉత్సా హం తొణికిసలాడుతున్నది. పార్టీ అభ్యర్థుల విజయానికి రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నారు.

# ఓటు కోసం నేతల పాట్లు

నిజామాబాద్:మున్సిపాలిటీ ఎన్నికలకు ఒక్కరోజే సమయం ఉండడంతో ఓట్లు వేసే వారి గురించి అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. ఉపాధి, ఉద్యోగాల కోసం వెళ్లిన వారిని రప్పించేందుకు రంగంలోకి దిగారు. బరిలో ఉన్న అభ్యర్థులు తమ వార్డులోని ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారు.. ఎవరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని ఆరా తీస్తూ వారిని ప్రసన్నం చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు.

మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు ఒక్క రోజే ఉండడంతో గెలుపే లక్ష్యంగా ఓటర్లను తమ వైపు తిప్పుకునేలా పలువురు అభ్యర్థులు హామీలతో పాటు ఆఫర్లు ఇస్తున్నారు. గంపగుత్త ఓట్లను రాబట్టేందుకు కులసంఘాలకు భారీగా తాయిలాలతో గాలం వేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణాల్లో ఓటర్లు వివిధ పనులో బీజీగా ఉంటుండడంతో అభ్యర్థులు తెల్లవారగానే ఓటర్ల ఇళ్లకు అభ్యర్థులు తమ అనుచరగణంతో కాలనీల్లోని పలువురి ఇళ్లకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో ఆయా వార్డుల్లో ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థుల గుర్తులతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ తమకే ఓటు వేయాలని ప్రాధేయపడుతున్నారు. ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ దేవుళ్ళు ఓటు వేసి ఎవరిని గెలిపిస్తారో వేచి చూడాల్సిందే. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో ఓటు కీలకం కానుంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అభ్యర్థులు ఒక్కో ఓటు కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతీ ఓటు తమకే పడేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఓటరు జాబితాలో నమోదైన ఓటర్ల ఇంటింటికి అభ్యర్థులు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఉద్యోగాలు, ఉపాధి రీత్యా ఇతర పట్టణాలకు ప్రాంతాలకు వలస వెళ్లిన పట్టణ ఓటర్లను రప్పించేందుకు అభ్యర్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటరు జాబితాలో నమోదై స్థానికంగా ఉండని

వారిని తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. తమ మద్దతుదారులు ఎవరెవరు ఎక్కడ ఉన్నారనే వివరాలను సేకరించి వారితో రోజుకు ఒకసారైన మాట్లాడుతూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉంటే వారి వద్దకు తమ సన్నిహితులను పంపిస్తున్నారు.

# గుంటూరు కేసులో అంబటికి బెయిల్

**ఇతర కేసుల కారణంగా విడుదలపై అనుమానం**

గుంటూరు:వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు మంజూరైంది. సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో ఇటీవలే అరెస్టైన అంబటికి బెయిల్ మంజూరు చేసింది గుంటూరు స్పెషల్ మొబైల్ కోర్టు. అంబటి బెయిల్ పిటిషన్ పై సోమవారం విచారణ చేపట్టిన కోర్టు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో కస్టడీ పిటిషన్ ను డిస్మిస్ చేసింది కోర్టు.

సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో అంబటి బెయిల్ మంజూరయ్యింది. ఈ కేసుకి సంబంధించి అంబటిని జనవరి 31న అరెస్ట్ చేశారు పోలీసులు. ప్రస్తుతం రాజమండ్రి జైలుకు రిమాండ్ ఖైదీగా ఉన్నారు అంబటి రాంబాబు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు దాఖలు చేసిన కస్టడీ పిటిషన్ ను డిస్మిస్ చేసింది కోర్టు. అయితే.. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ర్యాలీ కేసులో కూడా అంబటికి రిమాండ్ విధించింది కోర్టు. ఈ కేసులో కూడా బెయిల్ వస్తే అంబటి విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో అంబటి రిలీజ్ ఎప్పుడు అన్న అంశంపై ఉత్కంఠ నెలకొంది.సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో ఆయనను శనివారం జనవరి 31 అరెస్ట్ చేశారు పోలీసులు. ఆదివారం ఫిబ్రవరి 1 అంబటి రాంబాబును గుంటూరు ప్రత్యేక సివిల్ కోర్టులో హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించింది కోర్టు.

జనవరి 31న వైసీపీ చేపట్టిన పాప ప్రక్షాళన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న అంబటి కర్రలతో, రాళ్లతో వచ్చి కారును అడ్డుకొని దుర్భాషలాడారు. టీడీపీ కార్యకర్తలు.. ఈ క్రమంలో సహనం కోల్పోయిన అంబటి టీడీపీ కార్యకర్తలు, సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారు.

# బందరు పోర్టు రూపురేఖలు

## మారనున్నాయి: ఎంపి

అమరావతి: మచిలీపట్నంలో నౌకానిర్మాణం, మరమ్మతుల కోసం ఏపీ మారిటైమ్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఎంపీ బాలశౌరి తెలిపారు. దీంతో మచిలీపట్నం పోర్టు రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. షిప్‌బిల్డింగ్, రిపేర్ సౌకర్యాల ఏర్పాటు కోసం జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. ఇన్నాళ్లకు బందరు వాసుల కల నెరవేరనుందని తెలిపారు. అనుమతులు ఇచ్చిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

దీంతో ఇక పనులు వేగంగా జరుగనున్నాయని అన్నారు. పోర్టు కల ఇన్నాళ్లకు నెరవేర బోతున్నదని అన్నారు.

### రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు

మహబూబ్‌నగర్:రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు.మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు.మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ఎ÷-లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు.

వేగుచుక్క

# రేవంత్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం

మెదక్: ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం మెదక్‌లో హరీశ్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ద

ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. అందుకే ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఈ కేసులో జైలుకు వెళ్లకుండా ఉండేందుకే సాక్ష్యాలను మాయం చేశారంటూ తెలంగాణ సీఎంపై ఆయన మండిపడ్డారు. ఈ ఫోరెన్సిక్ ల్యాబొరేటరిలో జరిగిన ఈ ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగింది కాదన్నారు. ఇది సీఎం రేవంత్ డైరెక్షన్‌లో జరిగిందంటూ ఆయన బల్లగుద్ది చెప్పారు. ఈ ప్రమాదం వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ అంటూ రేవంత్‌ని వ్యాఖ్యానించారు. జైలుకు పోయే సమయం ఆసన్నమైందని.. అందుకే సాక్ష్యాలు మాయం చేసేందుకు హైద్రాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారంటూ రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. పోలీసుల సహకారంతోనే సీఎం ఈ కుట్రపన్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ డైరెక్షన్‌లోనే పోలీసులు చేసిన దహనఖాండ ఇది అని అభివర్ణించారు. రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది



# పిఎఫ్ ఆఫీసు ముందు పెన్షనర్ల ధర్నా

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



ఆర్టీసీ, ఎన్ ఎస్ ఎఫ్, ఎన్ సి ఎస్ ఎఫ్, తదితర ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసి రిటైర్ అయిన వారికి నెలకు కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం నిజామాబాద్ పిఎఫ్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఢరిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఈపీఎస్ పెన్షనర్ల కన్వీనర్ లక్ష్మణ్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు శిల్ప హనుమాన్లు మాట్లాడుతూ, ఈపీఎస్ పెన్షనర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యహిస్తోందని ,కోర్టు తీర్పులను కూడా అమలు చేయడం లేదని ,40 సంవత్సరాలపాటు ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా పనిచేసి లక్షల కోట్ల రూపాయలు ఆదాయాన్ని సృష్టించిన ఉద్యోగులకు రిటైర్ అయిన తర్వాత నెలకి ?500, లేదా 1000 ఇవ్వటం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. పెన్షన్ నెలకు 9000 రూపాయలు చెల్లించాలని, ప్రయాణాలలో రాయితీలు కల్పించాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ని అమలు చేయాలని, తదితర డిమాండ్లతో కూడిన మెమోరాండంను పిఎఫ్ కమిషనర్ శ్రీ సిద్ధాంత సుహాస్ పాటిల్ గారికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల యూనియన్ నాయకులు, కే రామ్మోహన్రావు, ఈ వి ఎల్ నారాయణ, చిన్నయ్య, సాంబశివరావు, రాధా కిషన్, జార్జ్ ,పురుషోత్తం, లావు వీరయ్య ,డి. లక్ష్మీనారాయణ, రాజేశ్వర్ ,ప్రసాదరావు, పుష్ప లీల, లలిత ,మేరీ, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి.

## - కలెక్టర్ ఇలా త్రిపాఠి

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఫిబ్రవరి 09**



మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుండి హాజరైన సెక్యూర్ సెల్ ఆఫీసర్ మంద మకరంద్ తో కలిసి కలెక్టర్ సోమవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై చర్చించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీకి చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ తో పాటు స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ హాళ్ళను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయాలని, నిర్ణీత సమయానికి ఎన్నికల సిబ్బంది అందరూ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకునేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ హాళ్ల వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రతతో పాటు సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేయించాలని, అనుకోని రీతిలో ఏదైనా అగ్ని ప్రమాదం వంటివి సంభవిస్తే వెంటనే మంటలను ఆర్పివేసేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు, షామియానా వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలను తు.చ తప్పక పాటించాలన్నారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ సమయంలో చెక్‌లిస్టు ప్రకారం అందజేయాలని, పోలింగ్ రోజున ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, గట్టి బందోబస్తు ఏర్పాట్లు ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ స్ట్రాంగ్ రూంలకు తరలించి, కౌంటింగ్ రోజున నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు జరపాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ బాక్సులను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ లకు వేసిన సీళ్లను, పోలీసు బందోబస్తును కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ ప్రక్రియలను దృష్టిలో పెట్టుకుని పాలిటెక్నిక్ కళాశాలలోని వివిధ గదులతో పాటు, పరిసరాలను కూడా శుభ్రం చేయించాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ను ఆదేశించారు. ఇదిలాఉండగా, క్షేత్రస్థాయి పరిశీలనకు ముందు సెక్యూర్ సెల్ ఆఫీసర్ మంద మకరంద్ కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్, ఎన్నికల పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావిలతో కలిసి నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిస్ట్రిబ్యూషన్, పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియలపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలను పూర్తి పారదర్శకతతో, తప్పిదాలకు తావు లేకుండా నిర్వహించాలని మంద మకరంద్ సూచించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు తదితరులు ఉన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా..

## - 7వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి రామర్తి గోపి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 7 డివిజన్ ప్రజలు కార్పొరేటర్ గా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ అభ్యర్థి రామర్తి గోపి కోరారు. సోమవారం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ, తనను గెలిపిస్తే అందుబాటులో ఉంటూ, కాలనీ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. ప్రజలు ఎదుర్కుంటున్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించడానికి శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 11 న జరిగే పోలింగ్ లో హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు.

# మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా



## రాజకీయాలు కాదు, అభివృద్ధి ముఖ్యం ఎన్నికల ప్రచార సభలో డిప్యూటీ సీఎం భట్టి

ఖమ్మం: మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్–టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూ

# ఇందూరు గడ్డపై "బీజేపీ జెండా" ఎగరేద్దాం.







- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.

**వేగుచుక్క న్యూస్ నిజామాబాద్:**



మున్సిపల్ ఎన్నికల్లో ఇందూరు గడ్డపై బీజేపీ జెండా ఎగరేద్దాం అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు అన్నారు. సోమవారం ఆయన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర నిధులతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. అన్ని రాష్ట్రాలకు కేంద్రం నిధులు విడుదల చేస్తోందన్నారు. కాంగ్రెస్ మాత్రం ఉత్తర, దక్షిణ భారత్ పేరిట ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేందుకు యత్నిస్తోంద న్నారు. కేంద్రం అమృత్ పథకం కింద నిజామాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిపోతుందని బీజేపీ అధ్యక్షుడు అన్నారు. ఈ రెండేళ్లలో ఏం చేశారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు అదుపు తప్పాయన్నారు. పట్ట పగలు హత్యలు జరుగుతున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. కార్యక్రమంలో ఎంపీ ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా అంతకుముందు పూసల గల్లీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పాల్గొని ప్రసంగించారు.

# కాలనీ అభివృద్ధి కోసం బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలి.

## - 6వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి సిరిగాధ సబిత సిద్దిరాములు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



కాలనీ అభివృద్ధి కోసం బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని 6వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి సిరిగాధ సబిత సిద్దిరాములు ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం డివిజన్ పరిధిలోని కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాలక పార్టీలు వినాయక నగర్ ప్రాంత సమస్యలను పూర్తిగా విస్మరించాయని విమర్శించారు. సరైన రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలు తనపై నమ్మకం ఉంచి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే, అన్ని రకాల ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# అవినీతికి తావులేని పాలస అందిస్తా.

## - 6 వ డివిజన్ బీజేపీ అభ్యర్థి గోపిడి స్రవంతి రెడ్డి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



తనను 6 వ డివిజన్ ప్రజలు ఆదరించి, గెలిపిస్తే అవినీతికి తావులేని పాలన అందిస్తానని బీజేపీ అభ్యర్థి గోపిడి స్రవంతి రెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మా లక్ష్యం శుభ్రమైన పాలన – సమగ్ర అభివృద్ధి అని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో మన డివిజన్ ను ఒక ఆదర్శ (మోడల్) డివిజన్ గా తీర్చిదిద్దుతానని అన్నారు. గత 5 సంవత్సరాలుగా మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ గా, అవినీతి లేని పాలనతో, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా అభివృద్ధినే ధ్యేయంగా నిరంతర పాలన సాగించడం జరిగిందన్నారు. నిజాయితీతో కూడిన పాలన కోసం బీజేపిని మాత్రమే గెలిపించండనీ కోరారు.

# తిరుమలలో సొంత డెయిరీపై ఆలోచించాలి !

తిరుమల పవిత్రతను కాపాడేందుకు తీసుకునే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుంది. ఎందుకంటే దాదపు ఏడాదిన్నరగా తిరుమల లడ్డూ కల్తీ చుట్టూనే రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ విషయంలో సిట్ దర్యాప్తు సాగుతోంది. ప్రత్యేక విచారణలు చేపట్టారు. మరో ఏకసభ్య కమిటీ వేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇక తిరుమల పవిత్రత దెబ్బతినకుండా, రాజకీయాలకు తావు లేకుండా కఠిన చర్యలకు అసవరమైన నిర్ణయాలు తీసుకోవడంలో దృష్టి పెడితే మంచిది. తిరుమలలో తీసుకునే నిర్ణయాలను ఇప్పుడు ఎవ్వరూ ప్రశ్నించరు. భక్తులకు వసతి పెంచడం, సౌకర్యాలు పెంచడం, శీఘ్రగతిన దర్శనాలు కల్పించడంలో ప్రధాన నిర్ణయాలు జరగాలి. తిరుమలలో సామాన్యులకు సత్వర దర్శనం అన్నది కలగా మారింది. విఐపిల తాకిడి పెరుగుతోంది. స్వామిని దర్శించుకున్న వారే ఇంకా దర్శించుకుంటున్నారు. అలాగే తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం జరగాల్సి ఉంది. లడ్డూలను తాటాకు బుట్టల్లో సరఫరా చేస్తామని గతంలో ప్రకటించినా అమల్లోకి రాలేదు. మంచినీటి సమస్యలు రాకుండా చూడాలి. తిరుమలలో సొంత డెయిరీ ఏర్పాటుపై ఆలోచన చేయడం లేదు. ఇకపోతే తెలంగాణ నేతల సిఫార్సులపై విక్ష ఇంకా కొనసాగుతోంది. ఈ విక్ష తొలగిపోవాలి. తెలంగాణ నేతలను చిన్నచూపు చూడడం ద్వారా ప్రభుత్వం ఈ ప్రాంతా ప్రజలను అవమానపరుస్తోంది. తిరుమల కొండల్లో పచ్చదనం పెంచాల్సి ఉంది. అడువుల్లో సామాజిక వనాలు పెరగాలి. ఇవన్నీ వదిలేసి ఇంకా కల్తీ నెయ్యి వ్యవహారంతో టిడిపి కూటమి ఒకవైపు, వైకాపా నేతలు మరో వైపు అన్నట్లుగా విమర్శలు, ప్రతివిమర్శలు చేయడం సరికాదు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో సాగుతున్న రాజకీయ ఘటనలు దిగజారుతున్న రాజకీయ విలువలకు పరాకాష్టగా మారాయి. తిరుపతి లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు జోక్యంతో సిబిఐ ఏర్పాటు చేసిన సిట్ నివేదిక బహిరంగ పరచకుండానే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తమ స్వంత వ్యాఖ్యానాలతో రాజకీయంగా లబ్ధి పొందే చర్యలకు దిగారు. లడ్డూ ప్రసాదంలో కొవ్వు అంటూ అధికార కూటమి చేసిన ప్రచారానికి ప్రాయశ్చితంగా యజ్ఞాలు, యాగాలు, పూజలకు వైసిపి నాయకులు తెరతీసారు. దీనికి పోటీగా లడ్డు కల్తీ చేసిన వైసిపి నేతలంటూ అనేక జిల్లాల్లో పేరు, ఊరు లేని బ్యానర్లు వెలిశాయి. పరస్పర విమర్శలతో మొదలై, హద్దులు దాటిన వ్యక్తిగత విమర్శలకు చేరి, దాడులకు, గృహ దహనాల వరకు ఆ వివాదం విస్తరించింది. తిరుపతి లడ్డు కోట్ల మంది ప్రజల విశ్వాసంతో ముడిపడిన సున్నితమైన అంశం. తమ విశ్వాసానికి తగ్గట్టుగా ప్రసాదం పవిత్రంగా వుండాలని కోరుకుంటారు. అలాంటి లడ్డూలో ఆవు కొవ్వు, ఇతర జంతువుల కొవ్వుల లాంటివి కలిశాయని ముఖ్యమంత్రి చెప్పడంతో తక్షణం నిజానిజాలు తేల్చి దోషులకు శిక్ష వేసివుంటే ఇంత రచ్చ జరిగి ఉండేది కాదు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందూ మతానికి అపచారం జరిగిందంటూ కనకదుర్గమ్మ గుడి మెట్లు కడిగారు. ఇలా కాకుండా నిజాలు నిగ్గుతేల్చి దోషులను కోర్టు ముందు నిలబెట్టి ఉంటే బాగుండేది. అన్నింటికి మించి తిరుమల శ్రీవారు కోట్లకు పడగలెత్తారు.


# బంపరాఫర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్--దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో రూపొందనున్న భారీ యాక్షన్ సినిమాపై ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా ప్రభాస్ నటిస్తున్న 'ఫౌజీ' సినిమా బ్యూటీ ఇమాన్వీ ఇస్మాయిల్‌ను ఎంపిక చేయాలని మేకర్స్ భావిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. పవన్ సరసన ఫ్రెష్ ఫేస్ అయితే బాగుంటుందన్న ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి పాపులారిటీ ఉన్న ఇమాన్వీకి ఇది కెరీర్‌లో అరుదైన అవకాశంగా చెప్పొచ్చు.

నటీనటుల ఎంపికపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీలో హీరోయిన్ ఎంపికపై కూడా ఆసక్తికరమైన చర్చ జరుగు తోంది. ప్రభాస్ హీరో గా నటిస్తున్న 'ఫౌజీ' చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న ముద్దుగుమ్మ ఇమాన్వీ ఇస్మాయిల్‌ను పవన్ సరసన హీరోయిన్‌గా తీసుకోవాలన్న ఆలో చనలో మేకర్స్ ఉన్నారని ప్రచారం సాగుతోంది. పవన్ పక్కన ఫ్రెష్ ఫేస్ అయితే బాగుంటుందని భావించిన సురేందర్ రెడ్డి, ఇమాన్వీ పేరును పరిశీలిస్తున్నారని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌గా మంచి గుర్తింపు ఉన్న ఆమె పవన్ సరసన నటిస్తే మూవీపై మరింత ఆసక్తి పెరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు. అయితే దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ముంబైకి షిఫ్ట్



నందమూరి బాలకృష్ణ సినిమాలంటే ట్రేడ్ మార్క్ యాక్షన్‌తో కూడిన ఒక ప్రత్యేక శైలిలో సాగుతుంటాయి. దశాబ్దాలుగా ఆయన సినిమాలను పరిశీలిస్తే, కథా గమనంలో కొన్ని అంశాలు క్రమం తప్పకుండా కనిపిస్తాయి. ముఖ్యంగా రెండు పాత్రలు ఉండటం లేదా ఒకే పాత్రలో రెండు విభిన్నమైన పాత్రలను చూపించడం బాలయ్యకు వెన్నతో పెట్టిన విద్య. బాలయ్య గత చిత్రాల్లోని స్టీరియో టైప్ ఇమేజ్‌ను బ్రేక్ చేసే లా, ఈ పాత్రను చాలా స్టైలిష్‌గా, అంతే ఇంటెన్స్‌గా గోపీచంద్ డిజైన్ చేసినట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమా కోసం బాలయ్య తన లుక్‌ను పూర్తిగా మార్చబోతున్నారట. ఇటీవలే స్క్రిప్టుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, ప్రస్తుతం టీమ్ అంతా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో నిమగ్నమైందని తెలుస్తోంది. రాబోయే కొద్ది వారాల్లోనే ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లనుందట. షూటింగ్ మెజారిటీ భాగం ముంబయిలోని వాస్తవ లొకేషన్లలోనే జరపాలని చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోందని సమాచారం.

ఇక నందమూరి అభిమానులకు పండగ అంటేనే బాలయ్య సినిమా. అందుకే ఈ క్రేజీ ప్రాజెక్టును వచ్చే సంక్రాంతి కానుకగా థియేటర్ల లోకి తీసుకు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. షూటింగ్ షెడ్యూల్స్ కూడా దానికి తగ్గట్టుగానే వేగంగా పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో పెద్ది సినిమాను రూపొందిస్తున్న వెంకట సతీశ్ కిలారు వృద్ధి సినిమాస్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాలయ్యకు ఆస్థాన సంగీత దర్శకుడిగా పేరు తెచ్చుకున్న తమన్ ఈ ప్రాజెక్టుకు సంగీతం అందించనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# అప్ డేట్..



కింగ్ నాగార్జున అభిమానులకు అన్నపూర్ణ స్టూడియోస్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. 'బంగార్రాజు' ఫ్రాంచైజీలో రాబోయే సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నేపథ్యంలో, ఏకంగా రిలీజ్ డేట్‌నే ప్రకటించి ఆశ్చర్యపరిచింది. 2027 సంక్రాంతి కానుకగా జనవరి 15న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించింది. ఆదివారం అన్నపూర్ణ స్టూడియోస్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఒక ఆసక్తికర పోస్ట్ చేసింది. "వాసివాడి తస్సాదియ్యా.. వచ్చే జనవరి 2027 సంక్రాంతికి సోగ్గాళ్లు వస్తే పండగ ఇంకా కలర్ ఫుల్?గా ఉంటాది కదా? డేట్ మార్క్ చేసుకోండి" అంటూ పేర్కొంది. ఈ పోస్ట్‌తో, ఇది 'సోగ్గాడే చిన్నినాయనా', 'బంగార్రాజు' చిత్రాల వరుసలో రాబోయే సినిమా అని స్పష్టమైంది. 'బంగార్రాజు' సినిమాలో నాగార్జున ఉపయోగించిన "వాసివాడి తస్సాదియ్యా" అనే డైలాగ్ ఎంత పాపులర్ అయిందో తెలిసిందే.

గత చిత్రాలకు దర్శకత్వం వహించిన కల్యాణ్ కృష్ణ కురసాలనే ఈ ప్రాజెక్టును కూడా డైరెక్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈసారి 'సోగ్గాళ్లు' (బహువచనం) అని పేర్కొనడంతో నాగార్జునతో పాటు అక్కినేని నాగచైతన్య లేదా అఖిల్ కూడా నటించవచ్చనే ప్రచారం ఊపందుకుంది. ఇదే జరిగితే అక్కినేని అభిమానులకు పండగే అని చెప్పాలి. దాదాపు ఏడాది ముందుగానే 2027 సంక్రాంతి వంటి కీలకమైన ఫెస్టివల్ స్లాట్‌ను ఖరారు చేయడం ఇండస్ట్రీలో ఆసక్తి రేపుతోంది. అప్పటికే ఆ పండగ బరిలో ఇతర సీనియర్ హీరోల సినిమాలు కూడా ఉన్నట్లు వార్తలు వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద పోటీ రసవత్తరంగా ఉండే అవకాశం ఉంది. సినిమా టైటిల్, పూర్తి నటీనటుల వివరాలపై అధికారిక ప్రకటన కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.

# క్లైమాక్స్



హీరో దుల్కర్ సల్మాన్ తాజాగా 'ఆకాశంలో ఒక తార'తో అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు. పవన్ సాదినేని దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో ఈ చిత్రాన్ని సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్నారు. దుల్కర్ సరసన కొత్త హీరోయిన్ సాత్విక వీరవల్లి కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా క్లైమాక్స్ షూటింగ్ నేటి నుంచి రాజమండ్రిలో ప్రారంభం కానుంది. హీరో, హీరోయిన్‌పై క్లైమాక్స్ షూట్ చేయబోతున్నారు.

డైరెక్టర్ పవన్ సాదినేని ఈ సినిమా కోసం అద్భుతమైన స్క్రిప్ట్‌ని రెడీ చేశారు. బలమైన కథ, పర్ఫార్మెన్స్‌లు ఉన్న క్రేజీ ప్రాజెక్టు ఇది. శృతిహాసన్ ఈ చిత్రంలో ఒక కీలక పాత్ర చేస్తున్నారు. ఆమె ఫస్ట్‌లుక్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా సాంకేతికంగా ఉన్నత ప్రమాణాలతో ఉండబోతుంది. ఈ చిత్రానికి జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం, సుజిత్ సారంగ్ సినిమాటోగ్రఫీ, శ్వేతా సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైన్‌ను పర్యవేక్షిస్తున్నారు. వేసవిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషలలో పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

# వాళ్లిద్దరికీ మాత్రం



సీనియర్ నటి సురేఖావాణి కుమార్తె సుప్రీత హీరోయిన్‌గా వెండితెరకు పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. తన తొలి చిత్రం 'అమరావతికి ఆహ్వానం' ప్రమోషన్లలో భాగంగా ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. మంచి కథ వస్తే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా చేయడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ఇద్దరు హీరోలకు మాత్రం మాత్రం చెల్లిగా నటించనని పేర్కొంది.

"పవన్ కల్యాణ్, ఎన్టీఆర్ వంటి స్టార్లకు చెల్లిగా నటించే అవకాశం వస్తే తప్పకుండా చేస్తాను. కానీ, విజయ్ దేవరకొండ, అఖిల్ అక్కినేనిలకు మాత్రం సిస్టర్ గా చేయను" అని సుప్రీత స్పష్టం చేసింది. వాళ్లిద్దరూ అంటే తనకు చాలా ఇష్టమని, టెన్త్ క్లాస్ పాసయితే అఖిల్‌తో డిన్నర్ కు తీసుకెళతానని అమ్మ మాటిచ్చిందని సుప్రీత వెల్లడించింది. కానీ ఇంతవరకు అది నెరవేరలేదని విచారం వ్యక్తం చేసింది. హీరోయిన్‌గా మాత్రమే కాకుండా విభిన్న పాత్రలు పోషించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపింది. సుప్రీత నటిస్తున్న 'అమరావతికి ఆహ్వానం' అనే హారర్ చిత్రం ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదే ఇంటర్వ్యూలో తన జీవితంలో ఎదుర్కొన్న ఓ భయంకరమైన అనుభవాన్ని కూడా సుప్రీత పంచుకుంది. బరువు పెరిగావంటూ చుట్టూ ఉన్నవారు అనడంతో తీవ్రమైన ఒత్తిడికి గురయ్యానని, దాంతో బరువు తగ్గాలని తప్పుడు డైటింగ్ పద్ధతులు పాటించానని సుప్రీత భావోద్వేగంతో చెప్పింది. "ఒత్తిడి పెరిగినప్పుడల్లా ఇంకా ఎక్కువ తినేదాన్ని. దాంతో లావయ్యాను. వెంటనే బరువు తగ్గాలని నిర్ణయించుకుని, రోజుకు ఒక పూట మాత్రమే తినడం మొదలుపెట్టా. సుమారు 12 నుంచి 15 గంటలు ఏమీ తినకుండా ఉండేదాన్ని. బిర్యానీలు తినడంతో ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది" అని ఆమె వివరించారు. ఆరోగ్య సమస్యలు తీవ్రం కావడంతో ఆసుపత్రిలో చేరాల్సి వచ్చిందని, అక్కడ 15 రోజుల పాటు నరకం చూశానని కన్నీటిపర్యంతమయ్యారు. "మంచినీళ్లు తాగినా వాంతులయ్యేవి. దాదాపు 20 రోజులు అన్నం తినలేదు. రోజుకు 15 సార్లు వాంతులు చేసుకున్నా. ఒక దశలో నేను బతకనేమో అనుకున్నా. ఈ బాధ భరించడం కన్నా చనిపోవడం మంచిదనిపించింది. కానీ దేవుడి దయతో కోలుకుని ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నాను" అని సుప్రీత తెలిపింది. తన అనుభవం అందరికీ ఒక గుణపాఠం కావాలని, ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వద్దని ఆమె సూచించారు.

# వీడియో వైరల్





దివంగత నటుడు ఉదయ్ కిరణ్ నటించిన క్లాసిక్ లవ్ స్టోరీ 'మనసంతా నువ్వే'. 2001లో వచ్చిన ఈ చిత్రం.. దాదాపు 25 ఏళ్ల తర్వాత సరికొత్తగా ప్రేక్షకుల ముందుకు రానుంది. 4K ఫార్మాట్ లో డాల్బీ సౌండ్ తో వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న రీరిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మేనల్లుడు ఓ స్పెషల్ వీడియో షేర్ చేసుకున్నాడు.

వాలెంటైన్స్ డే స్పెషల్‌గా పలు కల్ట్ క్లాసిక్ లవ్ స్టోరీలు మరోసారి ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నాయి. వాటిల్లో 'మనసంతా నువ్వే' సినిమా ఒకటి. దివంగత నటుడు ఉదయ్ కిరణ్ నటించిన ఈ చిత్రం.. 2001లో విడుదలై బాక్సాఫీస్ దగ్గర ఘన విజయం సాధించింది. అప్పట్లో యూత్ ఫుల్ లవ్ స్టోరీలలో కొత్త ట్రెండ్ క్రియేట్ చేసింది. ఇప్పటికీ ఈ సినిమా టెలికాస్ట్ చేస్తే, టీవీలకు అతుక్కుపోయి చూసే జనాలు ఉన్నారు. అలాంటి ప్రేమకథా చిత్రాన్ని ఈ వారంలో రీరిలీజ్ చేస్తున్నారు.

'మనసంతా నువ్వే' సినిమాలో ఉదయ్ కిరణ్, రీమాసేన్ జంటగా నటించారు. వీఎన్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎంఎస్ రాజు నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాని పలుమార్లు రీ-రిలీజ్ చేశారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా 2026 ఫిబ్రవరి 14న మరోసారి రీ-రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. 4K ఫార్మాట్‌లో డాల్బీ సౌండ్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. సున్నితమైన ప్రేమ కథతో తెరకెక్కిన ఈ సినిమాని, ఈతరం ప్రేక్షకులకు చేరువ చేయాలనే లక్ష్యంతో మళ్లీ థియేటర్లలోకి తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉదయ్ కిరణ్ మేనల్లుడు ఓ స్పెషల్ వీడియో షేర్ చేశాడు.

ఉదయ్ కిరణ్ మేనల్లుడు తేజ ఇంస్టాగ్రామ్ ద్వారా 'మనసంతా నువ్వే' మూవీ రీరిలీజ్ పై స్పందించాడు. "నా పేరు తేజ. నేను ఉదయ్ కుమార్ మేనల్లుడిని. దాదాపు 25 ఏళ్ల తర్వాత ఈ ఫిబ్రవరి 14వ తేదీన మా మామ ఉదయ్ కిరణ్ నటించిన 'మనసంతా నువ్వే' సినిమా మళ్లీ థియేటర్లలో రిలీజ్ అవుతోంది. నాకు చాలా సంతోషంగా ఉంది. నేను అసలు ఊహించలేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా ఇంత లవ్, కేర్, ఎఫెక్షన్, క్రేజ్ ఉందని నేను అనుకోలేదు. ఈ సపోర్టుకి ప్రతి ఒక్కరికి థ్యాంక్స్ చెబుతున్నాను. ప్లీజ్..

అందరూ ఈ నెల 14న థియేటర్లకు వెళ్లి ఈ సినిమా చూడండి. మీ ఫ్రెండ్స్, ఫ్యామిలీ, బాయ్ ఫ్రెండ్, గర్ల్ ఫ్రెండ్ తో కలిసి వెళ్లి మళ్లీ ఆ మ్యాజిక్ ను ఎంజాయ్ చేయండి. ఇది అన్ని వర్గాల వారిని అలరించే సినిమా. 'మనసంతా నువ్వే' వచ్చినప్పుడు నాకు ఒక ఏడెనిమిది సంవత్సరాల వయసు ఉంటుంది. నేను ఇప్పుడు ఆ సినిమాను మళ్ళీ థియేటర్లలో చూడడానికి నేను చాలా ఎక్సైటింగ్‌గా ఉన్నాను" అంటూ చెప్పుకొచ్చారు తేజ.

# భిన్నంగా...



'బలగం' తర్వాత కావ్య కళ్యాణ్‌రామ్, 'కొత్తపోరదు' తర్వాత అన్వేష్ మైఖేల్ జంటగా రాబోతున్న చిత్రం 'వాట్స్ అప్ నరేష్'. సివివి సినిమా బ్యానర్ మీద భాగ్యలక్ష్మీ చింత నిర్మించిన ఈ చిత్రానికి సివి విశాల్ దర్శకత్వం వహించారు. యూత్‌ఫుల్, లవ్ ఎంటర్టైనర్‌గా రానున్న ఈ మూవీకి సంబంధించిన గ్లింప్స్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. నరేష్ పాత్రలో అన్వేష్ మైఖేల్ చిల్ గాయ్ లా కనిపిస్తున్నాడు. ఎనిమిది కోట్లు కట్నం ఇస్తే ఎన్ని కాలాలు అయినా వెయిట్ చేస్తా అనే డైలాగ్‌తో అతని పాత్రని పరిచయం చేశారు. ఇక సాఫ్ట్ వేర్ లైఫ్, ప్రేమ, ఫ్యామిలీ ఇలా అన్ని రకాల అంశాల్ని జోడించి ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. ఇక చివర్లో సింపుల్‌గా హాయ్ అంటూ హీరో, హీరోయిన్ల పాత్రల పరిచయం కూడా కొత్తగా, ఫ్రెష్‌గా అనిపిస్తోంది. ఇక గ్లింప్స్ బ్యాక్ గ్రౌండ్ లో వినిపించిన 'లోకం తీరింతే.. నువ్వే మారాలంతే.. లొల్లె ఒద్దంటే.. తెలివిని కప్పెట్టంతే' అనే లిరిక్స్ సినిమా కథని, హీరో పాత్రను తెలియజేసేలా ఉన్నాయి. స్మరణ్ సాయి సంగీతాన్ని అందిస్తున్నారు. విప్లవ్ నైషదం ఎడిటర్‌గా, వేదరామన్ శంకరన్ కెమెరామెన్‌గా వర్క్ చేస్తున్నారు. ప్రేమికుల రోజున ఈ మూవీకి సంబంధించిన రెండో గ్లింప్స్‌ని రిలీజ్ చేయబోతున్నారు.